# నేను—మాఆవిడ.

జనస్వామి కోదండరామశాస్త్రి, కొల్లూరు.

మాపడక గదిలోనే నొకవైపున కుర్చీమీద కూర్చుని తెలుగు కాంపోజిషన్ పుస్తకాలు దిద్దుతున్నా. నాకు నవ్వు వినపడ్డది. తలపైకెత్తిజూచాను. ఎవ్వరు కన్పడలేదు. తలవంచుకొని దిద్దటం మొదలుపెట్టాను. నాకునాల్గుగజాలదూరాననవ్వు వినపడింది. నేను తలెత్తి జూచితినిగదా మాకమల పక,పక, నవ్వుతున్నది.

"ఎందుకు కమల అలానవ్వుతావు" అన్నాను

"కారణం లేకుండా ఏవన్నా జరుగుతుందా? అలాగే యీనవ్వుకుగూడా ఒకకారణం వుంది.

"ఆకారణం చెప్పు చూద్దాం.

"మీకు తెలియదా? నిన్నసాయంత్రం—

"అంటే

"లేఖ

"అంటే

"ఇక చెప్పను పోండి. మాట లందిచ్చినా తెలుసుకోలేరు. ఇలాటివారమ్మ బి. ఎ. ఎలా ప్యాసయ్యారు

"నామాటకేం? మీఅన్నయ్య మాటో! తలమీద గోప్పాదమంత పిలక, చేంతాడులాటి జంధ్యాలు, చూస్తేఏమనుకోవాలి ?

"వేదాంతి అనుకోవాలి.

"నన్ను ఏమనుకోవాలి

"రాడీ అనుకోవాలి

"కమలం మాటలుమిగులుతున్నావు జాగ్రత్త

"యదార్థమంటే ఎవరికైనా కోపమే.

"నేను రాడిని అని అనుకునేందులకు నిదర్శనాలు చూపించు.

"చూపిస్తా తొందరపడకండి. చూపించినతర్వాత నన్నుకోడితే.

"నేను చచ్చినంత వొట్టు కొట్టను.

మాకమలం బొడ్లోనుంచి ఒకకాగితం తీసి నాచేతి కిచ్చింది. అం దీవిధంగా వుంది

చుంబన శతంబులు కుర్పించుచు నీప్రియసఖి వ్రాయునది— నీవు నాల్గుమాసముల నుంచి మాగృహమునకు వచ్చుట మాని వేసినావు. భార్యవచ్చినతర్వాత నేనెందులకని తలచావుకాబోలు, ఒకసారి యీసాయంత్రం మాఇంటికి రాగలందులకు నాప్రార్థన.

ఇట్లు,

ప్రియురాలు లీల.

ఆలేఖ జూచేటప్పటికి నాకళ్ళు తిరిగాయి. పిడుగు నెత్తిమీద పడినట్లుంది. ఇది కమలం చేతి కెట్లాదిక్కిందని ఆలోచిస్తున్నా.

"ఒకని దర్శనం చాలునా

" * * * *

"బూటకపు మాటలు బూటకపు చేష్టలు కమలాన్ని యీవిషయం మాట్లాడకుండాచేద్దామని గులాబి పూవులాటి బుగ్గలు, పూర్ణచంద్రునిలాటి ముఖం, త్రాచుపాములాటి జడ, అని ఆమెను వర్ణనచేస్తూ ఒక్క గాఢాలింగనం

"ఇందాక నేను రాడీని కాదన్నారే

" * * * *

"ఇప్పటికైనా ఒప్పుకోండి.

౨

నేను ఉదయాన్నే లేచి విధులన్నీ నెరవేర్చుకుని కూరలు తెద్దామని మార్కెటుకెళ్ళా. అక్క-

డ ఒకపావులాకూరలు తీసుకుని ఇంటికొచ్చాను. తలుపువేసుంది గట్టిగాతట్టాను. జవాబులేదు. ఒక్కతన్నతన్నాను. 'వస్తున్నా వుండండి' అంటూ మాకమలంవచ్చి తలుపుతీసింది. నాకునిన్నట్నుంచి కమలంమీద అనుమానంగానేవుంది. ఆ అనుమానం ఇప్పుడు వృథయింది. ఇల్లునాలుగుమూలలా కలయజూచాను. ఒకమూల ఒకతాటాకు చాప చుట్టకదులుతోంది. ఒక్కతన్ను తన్నాను ఒక పురుషుడు దానిలోనుంచి బయటకొచ్చి



'కమలం, కమలం, అంటూ కమలాన్ని కౌగిలించుకున్నాడు. ఆపురుషున్ని నాలుగు మోది చొక్కాలాగాను, లోపల రైవిక కన్పించింది. వెనకకు తగ్గాను. 'ఏమండీ బావగారూ' అంటూ మాఇంటి పక్క రాజారావుగారిభార్య అయిపోయినాడు. నాకు ఆశ్చర్యం వేసింది. తలవంచుకునుంచున్నా.

"ఏమండీ బావగారూ? నేను మొగాడివేషం వేసుకుని మీభార్యను కౌగిలించుకుంటేనాల్గు మోదారే! మీరు లీలతో ఎన్నోరోజుల్నుంచీ స్నేహం చేస్తున్నట్లు సిన్నటిలేఖ వల్లతేలిందే? ఇప్పుడు లీలభర్త మిమ్మల్నేంచేయాలి?" అంది రాజారావుగారి భార్య.

"ఇప్పుడు రాజారావుగారి భార్యనుకొట్టినందుకు మిమ్మల్నేం చేయాలి" అంది కమల పకపక, నవ్వుతూ.

" * * * *

"ఇది రెండవ నిదర్శనం రౌడీలనగలందులకు

"ఎందువల్ల

"పరాయి స్త్రీని కొట్టటం రౌడీతనంగాదా?

ఆరోజున ఆపని జరిగినప్పట్నుంచీ లీల ఇంటికి వెళ్లటం మానుకన్నా.

---

రంగా అండ్ కో., లో అన్నివిధములైన అచ్చుపనులు రూలింగుపనులు బైండింగుపనులు, రబ్బరుస్టాంపులు చేయబడును. రేట్లు సరసముగా నుండును.